మహనీయుల త్యాగం మరవొద్దు



మార్కాపురం: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



తర్లుపాడు: స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు

మార్కాపురం: మహనీయుల త్యాగాలను ఎన్నటికీ మరచిపోవద్దని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కేపీ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, పార్టీ నేతలు మయూరి ఖాశీం, ఆసిఫ్‌ఖాన్, కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, హర్షిత, కరీంబాషా తదితరులు పాల్గొన్నారు.

➢ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా జాతీయ జెండా ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. డిప్యూటీ తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

➢ జార్జి విద్యా సంస్థల్లో కార్యదర్శి విశాల్, ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ మీర్జా షంషీర్ అలీబేగ్, కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య, ఎస్‌ఎస్ విద్యా సంస్థల్లో కరస్పాండెంట్ నాదెళ్ల చంద్రమౌళి, ఫౌండర్ నాదెళ్ల సుబ్రమణ్యం జాతీయ జెండా ఎగురవేశారు.

➢ అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ ఆవుల వెంకటేశ్వర్లు తిరంగాను ఆవిష్కరించారు.

➢ మార్కాపురం మండలం గజ్జలకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏటా పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.20 వేలు అందిస్తామని విశ్రాంత డీవైఈఓ, గణిత ఉపాధ్యాయుడు ఎన్‌సీ రంగస్వామి, పూర్వ విద్యార్థి ఎం వెంకటేశ్వర్లు ప్రకటించారు.

మార్కాపురం టౌన్: ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలని ఆకాశవాణి మార్కాపురం కేంద్ర కార్యక్రమ నిర్వహణాధికారి పి.ప్రశాంత్ కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆకాశవాణి కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో చైర్మన్ బాలమురళీకృష్ణ, కమిషనర్ రవీంద్ర, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో డీఎల్‌డీఓ సాయికుమార్ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ తోట చందన, ఈఓఆర్డీ రామ్మోహన్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాలి కొండయ్య పాల్గొన్నారు. మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వరనాయక్, కొండేపల్లి పశువైద్యశాలలో డాక్టర్ జి లీనాగ్రేస్ జెండా ఎగురవేశారు. బోడపాడు ఎంపీపీ స్కూల్లో విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ పోరెడ్డి అరుణ హాజరై విద్యార్థులను అభినందించారు.

పొదిలి/పొదిలి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి శ్రీకృష్ణ,,వ్యవసాయ కార్యాలయంలో ఏఓ జైన్‌లాబ్దిన్, విద్యుత్ సబ్ డివిజనల్ ఆఫీస్‌లో ఏడీఈ శ్రీనివాసరెడ్డి, ఉన్న గురువాయుపాలెం పశు వైద్యాశాలలో డాక్టరు మణిశేఖర్, ఉప్పలపాడు పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ సుగుణకుమార్, ఉడుముల హాస్పటల్ వద్ద మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఉడుముల అశోక్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో అశోక్‌కుమార్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ రాఘవేంద్ర, సెబ్ కార్యాలయంలో సీఐ ఈశ్వరరావు, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ జోషెఫ్ డానియేల్, వివేకానంద విద్యా సంస్థల్లో డైరెక్టర్లు కేవీ రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, పలు పాఠశాలల్లో ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్యాలయం వద్ద 108 సిబ్బంది, సచివాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండా ఎగురవేశారు.

తర్లుపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహులు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్ హమీద్, ఎమ్మార్సీలో ఎంఈఓ డి.సుజాత, పీహెచ్‌సీలో డాక్టర్ హరీష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వేముల సుధాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పాఠశాలల్లో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కొనకనమిట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ షాజిద, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ బ్రహ్మనాయుడు, కొనకనమిట్ల, గొట్లగట్టు ప్రభుత్వ వైద్యశాలల్లో డాక్టర్లు బాలయ్య, పృథ్వీరాజ్ జెండా ఆవిష్కరించారు.

దొనకొండ: దొనకొండలో ప్రజాప్రతినిధులు, అధికారులు గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్, కేజీబీవీలో ప్రత్యేకాధికారి, జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వీవీ రామాంజనేయులు, గ్రామాల్లోని పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, సర్పంచ్‌లు నూనె వెంకటరెడ్డి, కాటే వసంత, ఎంపీటీసీలు గుంటు అజయ్, బండారు రాజు, కోఆప్షన్ షేక్ గఫార్ పాల్గొన్నారు.

దర్శి: మండలంలో గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుధాఅచ్చయ్య జాతీయ జెండా ఎగురవేశారు.

ముండ్లమూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, ఎంపీడీఓ శంకరరావు, తహసీల్దార్ నయీం అహ్మద్, ఎస్‌ఐ కృష్ణయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆవుల సునీత, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావులు జెండా ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వద్ద హెచ్‌ఎంలు జెండా వందనం స్వీకరించారు.

కురిచేడు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా మురిసిపోయింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణలో రెపరెపలాడింది. తహసీల్దార్ జ్వాలా నరసింహం మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ కుసుమకుమారి, పోలీసుస్టేషనులో ఎస్సై దేవకుమార్, పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఎంపీడీఓ యుగకీర్తి, ఎంఈఓ సుబ్బయ్య, వైస్ ఎంపీపీ యిడమకంటి వెంకటేశ్వరరెడ్డిలు జెండా ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వైవీ రమణయ్య జెండా వందనం స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ చార్లెస్ సర్జన్, కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా పాల్గొన్నారు.



దర్శి: మండల పరిషత్ కార్యాలయంలో..

రాచర్ల: గణతంత్ర దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ ఖాశింబీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి షేక్ మహ్మద్ రఫీక్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై ఆదిశేషయ్య, కాస్తూరిబా బాలికల పాఠశాలలో ఎస్‌వో మాలకొండమ్మ మూడు రంగుల జెండాను ఎగరవేశారు.

గిద్దలూరు రూరల్: గణతంత్ర దినోత్సవం శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కడప లక్ష్మి, ఎంపీడీఓ హేమలతల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నగర పంచాయతీలో చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ వై.రామకృష్ణయ్యల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ వై.నరసింహారావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అటవీశాఖలో విధి నిర్వహణలో బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించిన డీఆర్‌ఓ రంగారెడ్డికి ఉత్తమ అవార్డును అందజేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాగభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం వద్ద విశ్రాంత ఉద్యోగులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పీఆర్ కాలనీలోని సంజీవని వృద్ధాశ్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేసి రక్తదానం నిర్వాహకులు చల్లా అశోక్‌రెడ్డి సన్మానం చేశారు.

బేస్తవారిపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయం బొల్లా బాలిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీవీకే వరకుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరసింహారావు జెండాను ఆవిష్కరించారు. బేస్తవారిపేట జెడ్పీ బాలుర హైస్కూల్‌లో ఆరో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు వైఎస్సార్ సీపీ నాయకుడు టీవీఎస్‌పీ శర్మ నగదు ప్రోత్సాహకాలు, వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు సర్పంచ్ బుద్ధుల ఆశ్రీత జ్యోతి రూ.30 వేలు అందచేశారు. గలిజేరుగుళ్ల జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థుల యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

కంభం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శైలేంద్రనాథ్, సర్కిల్ కార్యాలయంలో సీఐ రాజేష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పులి రాజేష్, సచివాలయాల్లో సర్పంచులు, సచివాలయ సిబ్బంది జెండావందనం చేశారు. క్లబ్ అధ్యక్షుడు మహబూబేగ్, బాలరంగారావు, సోమయ్య, మహబూబ్ బాషా, దాదా, గుండయ్య పాల్గొన్నారు.

కొమరోలు: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలో వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరసయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో, గ్రామ సచివాలయాల్లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు.

అర్ధవీడు (కంభం): గణతంత్ర దినోత్సవం శుక్రవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, తహసీల్దార్ అత్తార్ నాయబ్ హుస్సేన్, ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి గణతంత్ర వేడుకల్లో పాల్గొని జెండావందనం చేశారు. జెండావందనం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: నియోజకవర్గంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న గ్రామ సచివాలయాల్లో కూడా త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం రిపబ్లిక్‌డే ప్రాముఖ్యత తెలిసింది.



పెద్దదోర్నాల: జాతీయ జెండాతో డిగ్రీ కళాశాల విద్యార్థులు

యర్రగొండపాలెం: త్యాగమూర్తుల బాటలో అందరం నడవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తాటిపర్తి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. దేశం కోసం పోరాటాలు చేసిన మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మహాత్ముల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్లేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని, ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఒంగోలు మూర్తిరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జెడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, వాగ్యా నాయక్, మాకం జాన్‌పాల్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, ఎస్.పోలిరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, సచివాలయాల మండల కన్వీనర్లు జబీవుల్లా, చల్లా ఎల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, పార్టీ మహిళా విభాగం సహాయ కార్యదర్శి సరళ, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, రోషిరెడ్డి, బి.బాలచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్న వైఎస్సార్ సీపీ వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్


వైపాలెం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్, విద్యావనరుల కార్యాలయంలో ఎంఈవో పి.ఆంజనేయులు, కేజీబీవీలో ఎస్‌వో ఎస్.తిరుమలదేవి, మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.శ్రీధర్‌నాయుడు, పెద్దమసీదులో మౌలానా షేక్ హిదాయితుల్లా పతాకావిష్కరణ చేశారు.

పెద్దదోర్నాల: గణతంత్ర దినోత్సవం శుక్రవారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఆర్‌ఐ నాగేశ్వరరావు, వీఆర్వోలు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అంకమరావు, ఎమ్మార్సీ ప్రాంగణంలో ఎంఈఓ మస్తాన్‌నాయక్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఓ జవహర్‌లాల్ నాయక్, ఫారెస్ట్ కార్యాలయంలో రేంజి అధికారి విశ్వేశ్వరావులు జెండాను ఆవిష్కరించారు.

పుల్లలచెరువు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రిపబ్లిక్ డే వేడుకలను అధికారులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో దాస్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కందుల వెంకటయ్య జాతీయ జెండాను ఎగుర వేశారు. మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు జానకిరఘు, ఎంపీడీఓ మరియదాస్, పంచాయతీ కార్యదర్శి బాలునాయక్ పాల్గొన్నారు.

పెద్దారవీడు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, జెడ్పీ హెచ్, ప్రాథమికోన్నత, మండల పరిషత్, సచివాలయాలు, గ్రంథాలయం, ఎన్‌ఎస్ కళాశాలలో జాతీయ పతకాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు అధికారులు బహుమతులు అందజేశారు.

త్రిపురాంతకం: గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకావిష్కరణ జరిపారు. త్రిపురాంతకం పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, ఎంపీడీఓ సాంబశివరావు, కార్యాలయ సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వి.కిరణ్, సిబ్బంది, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓలు కె.తులసి మల్లికార్జున నాయక్, టి.రాజశేఖరరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏఓ కె.నీరజ, పీహెచ్‌సీ, వెటర్నరి, ఎస్‌ఎస్‌పీ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాలను అధికారులు ఎగురవేశారు.



వై.పాలెం: పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసిల్దార్ రవీంద్రరెడ్డి



పొదిలి ఉడుముల హాస్పటల్ వద్ద..



కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయంలో..



కురిచేడులో..



పుల్లలచెరువు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ కందుల



త్రిపురాంతకం: జెండావందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు



ముండ్లమూరులో..



రాచర్ల: మండల పరిషత్ కార్యాలయంలో..



గిద్దలూరు: జెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు



బేస్తవారిపేట: జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్సై నరసింహారావు



మార్కాపురం: జెండా ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



మార్కాపురం: ఆకాశవాణి కేంద్రంలో ప్రశాంత్ కిరణ్



దొనకొండ: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఉషా



తాళ్లూరులో..



కంభంలో జెండావందనం చేస్తున్న పోలీస్ అధికారులు



కొమరోలు: దేశనాయకుల వేషధారణలో చిన్నారులు



అర్ధవీడు: జెండావందనం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



పెద్దారవీడులో..

క్లుప్తంగా

సీతారామిరెడ్డికి బూచేపల్లి పరామర్శ



సీతారామిరెడ్డిని పరామర్శిస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు గ్రామానికి చెందిన ఉస్కా సీతారామిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు మేడగం వెంకటరమణారెడ్డి, సురేష్ ఉన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు తాటిపర్తి సాయం



ఆర్థిక సాయం చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: మండలంలోని గురిజేపల్లిలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు గడ్డి వామిలు దగ్ధమయ్యాయి. పల్లెపోగు పెద్ద వెంకటేశ్వర్లు, పల్లెపోగు అచ్చయ్యలకు చెందిన గడ్డివామిలు దగ్ధం కావడంతో వారు దాదాపు రూ.70 వేల వరకు నష్టపోయారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ హుటాహుటిని సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను ఓదార్చారు. వారికి తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి రూ 10 వేల ప్రకారం అందచేశారు. 20 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన పి.గురుమూర్తి కాలికి తీవ్రంగా గాయమైంది. ఈ కారణంగా ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుందని పలువురు చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ కుటుంబానికి ఆయన రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో కబడ్డీ విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికైన పుల్లలచెరువు మండలం నరజాముల తండా సచివాలయ పరిధిలోని యువకులను ఆయన అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాములు నాయక్ పాల్గొన్నారు.

తిరుమలనాథస్వామిని దర్శించుకున్న జంకె



జంకె వెంకటరెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకుడు

పెద్దారవీడు: మండల పరిధిలోని రాజంపల్లి సమీపంలో వెలసిన శ్రీ రాజ్యలక్ష్మీ సమేత గొర్రాలికొండ తిరుమలనాథస్వామిని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు చేసిన అనంతరం జంకెను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ రాజులయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు మూల రమణారెడ్డి, శంబయ్య ఉన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి



షంషేర్, పీఎల్పీ యాదవ్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ కృష్ణ

మార్కాపురం: వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మీర్జా షంషేర్ ఆలీబేగ్, డైరెక్టర్‌గా నియమితులైన పీఎల్పీ యాదవ్‌ను మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య శుక్రవారం సన్మానించారు. రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సహకారంతో యార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని షంషేర్ ఆలీబేగ్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి, పార్టీ ప్రచార కార్యదర్శి మయూరి ఖాశిం తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

త్రిపురాంతకం: రిపబ్లిక్ డే సందర్భంగా బీటీఆర్‌సీ స్టేడియంలో రెండు జిల్లాల స్థాయిలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్‌లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. త్రిపురాంతకంలో నిర్వహించిన ప్రకాశం, పల్నాడు జిల్లాల పోటీల్లో ప్రథమ బహుమతి చిలకలూరిపేటకు చెందిన నవీన్ జట్టు, రెండో స్థానంలో వినుకొండకు చెందిన కరిముల్లా జట్టు, మూడో స్థానంలో వినుకొండకు చెందిన అజయ్ జట్టు, నాలుగో బహుమతి త్రిపురాంతకానికి చెందిన కోటినాగులు జట్టు విజయం సాధించినట్లు నిర్వాహకులు రాజుపాలెం యూత్ తెలిపారు.